క్లుప్తంగా

గంజి ప్రకాష్ కుటుంబానికి పరామర్శ



పోతునూరులో గంజి ప్రకాష్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: వైఎస్సార్‌సీపీ నాయకులు గంజి ప్రకాష్ లేరన్న విషయాన్ని జీర్ణించుకోవడం బాధగా ఉందని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం పోతునూరులో మృతి చెందిన గంజి ప్రకాష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ బోదుల స్వరూప్, వైఎస్సార్ సీపీ నాయకులు డీఎన్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఎంపీటీసీ సభ్యుడు సున్నా నరేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

పెదపాడు: పదో తరగతి పరీక్షకు మండలంలో 1255 మంది హాజరయ్యారని పెదపాడు ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి తెలిపారు. మండలంలోని ఏడు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన మ్యాథ్స్ పరీక్షకు 1444 మంది పరీక్షకు కావాల్సి ఉండగా 1255 మంది హాజరు అయ్యారు. 189 మంది గైర్హాజరు అయ్యారని నర్సింహమూర్తి తెలిపారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: మండలంలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగుతున్నాయి. శుక్రవారం జరిగిన మ్యాథ్స్ పరీక్షకు 24 మంది గైర్హాజరయ్యారు. మండలం మొత్తం 715 మందికి గానూ 691 మంది విద్యార్థులు రెగ్యులర్‌గా పరీక్షలు రాశారు. ప్రైవేటు విద్యార్థులు 146 మందికి గానూ 94 మంది విద్యార్థులు హాజరవ్వగా 52 మంది గైర్హాజరయ్యారని ఎంఈఓ కె. శ్రీనివాసరావు తెలిపారు.

భవిత కేంద్రం తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న బి.సోమశేఖర్

పెదవేగి: ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సమగ్ర శిక్షా పథకం అదనపు సంచాలకులు బి.సోమశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక భవిత కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. ఏప్రిల్ మొదటి వారంలో వైకల్య నిర్ధారణ శిబిరాలు ఏలూరు, జంగారెడ్డిగూడెం, కైకలూరు, నూజివీడుల్లో జరుగుతాయని వివరించారు. ఆ శిబిరం ద్వారా దివ్యాంగులకి కావాల్సిన పరికరాలను గుర్తించి ఆ తర్వాత నెలలో వారికి అందిస్తామని సోమశేఖర్ తెలియజేశారు.

మెనూ బోర్డులో నాయకుల ఫొటోలు తొలగింపు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన మెనూ బోర్డుల్లో ముఖ్యమంత్రి, ఇతర రాజకీయ నాయకుల ఫొటోలను తొలగించామని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఖచ్చితంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

ఏలూరు (టూటౌన్): ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్ హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో రాజకీయ నాయకుల ఫొటోలను తొలగించామన్నారు. దినసరి ఆహార పట్టికలోనూ సీఎం, రాజకీయ నాయకుల ఫొటోలపై స్టిక్కర్లు అతికించామని జేడీ తెలిపారు.

జగన్‌తోనే పథకాల కొనసాగింపు

చింతలపూడి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం, యర్రంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో శుక్రవారం మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమం బూత్ కన్వీనర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిరెడ్డి మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో హామీలన్నీ అమలుచేసి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించారని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చేకూరిన పథకాల లబ్ధిని వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇచ్చే అబద్ధపు హామీలను నమ్మవద్దని ప్రజలను కోరారు.

రైతుల సేవే.. మాధవ సేవ

- వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లతో రైతులకు మేలు
- త్వరితగతిన ఫలితాలు
- సీఎం జగన్ రైతు బాంధవుడు అంటున్న రైతులు



గోపన్నపాలెంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్

దెందులూరు: రైతుల సేవే-మాధవ సేవ అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారు. వ్యవసాయ రైతులకు, పశు పెంపకందారులకు డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ సెంటర్‌ల ద్వారా ప్రత్యేక సేవలను అందిస్తూ రైతుల మన్ననలు పొందుతున్నారు. రైతులకు ప్రధాన వనరుగా ఉండే పశువుల సంరక్షణకు కూడా అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా సేవలు నిర్వహిస్తున్నారు. రైతులకు అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దెందులూరు నియోజకవర్గంలో గోపన్నపాలెం గ్రామంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషితో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మంజూరైంది.

అగ్రి ల్యాబ్‌లో సేవలు ఇలా

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత, పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులకు సంబంధించిన రక్త పరీక్షలు, యూరిన్, పేడ, సీరం, స్కిన్, టెస్ట్‌లతో పాటు పాల సాంద్రతతో సహా అనేక రకాల పరీక్షలు నిర్వహిస్తారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల బెడద లేకుండా సుమారు గతేడాది నుంచి రైతులు తమ పంటలను నాణ్యమైన రీతిలో ఉత్పత్తి చేసుకోగలుగుతున్నారు. అదే విధంగా నియోజకవర్గంలో పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల్లో పశువుల పెంపకందారులకు, రైతులకు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వల్ల కలిగే ఉపయోగాలతో తాము ఆర్థికంగా నిలదొక్కుకోగలిగామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి మూడు నుంచి ఆరు నెలలకొకసారి భూసార పరీక్షలతో పాటు పశు పరీక్షలు నిర్వహించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

1962 ద్వారా ప్రత్యేక సేవలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పశు సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన 1962 కాల్ సెంటర్ ద్వారా సకాలంలో పశువులకు అంబులెన్స్ పంపించడంతో పాటు వాటికి సకాలంలో ఆరోగ్య సేవలందించే గోవర్ధినిగా మారిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పశు, వ్యవసాయశాఖ సిబ్బందిని ల్యాబ్‌లో కలిసి నమూనాలు తీసుకువస్తే పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేస్తూ పంటల భూమి, పశువులకు సంబంధించి రక్షిత సౌకర్యాల సలహాలు సూచనలు ఇస్తున్న అవసరమైతే వాటిని జిల్లా కేంద్రమైన ఏలూరుకు టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించడంతో పాటు రిపోర్టులను అందజేస్తున్నారు.



అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న దృశ్యం

ల్యాబ్‌లో జరిగిన పరీక్షలు

పేడ పరీక్షలు	1501
రక్త పరీక్షలు	311
రక్తగణన పరీక్షలు	462
పాల పరీక్షలు	38
నాసికా స్రావ పరీక్షలు	29
చర్మ పరీక్షలు	36
గర్భకోశ పరీక్షలు	39

సీఎం వైఎస్ జగన్ రైతు పక్షపాతి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్సార్ బాటలో పయనిస్తూ ఆయన ఆశయాల అమలుకు మెరుగ్గా అడుగులు వేస్తున్నారు. విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన, నవరత్నాల పథకాలతో పాటు పశు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారు. దశాబ్దాలు కాలంగా ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో ఒక్క అగ్రి ల్యాబ్ ఏర్పాటు చేయడం రైతులపై ఆయనకు ఉన్న విశ్వసనీయతకు నిదర్శనం.

– కొఠారు అబ్బయ్యచౌదరి, దెందులూరు ఎమ్మెల్యే

నకిలీ బెడద లేదు



వరి వంగడాల్లో గతంలో కల్తీ విత్తనాలు, మొక్కజొన్నలో నకిలీ విత్తనాలు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. సంవత్సర కాలం నుంచి నకిలీల బెడద లేదు. రైతులు ముఖ్యమంత్రికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారు.

– కొండేటి గంగాధరబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్

సీఎం రైతు బాంధవుడు



దెందులూరు నియోజకవర్గంలో మనుషులతో పాటు పశువులకు వాటి భద్రత, ఆరోగ్య పరిరక్షణ, వ్యవసాయం సంరక్షణ, అభివృద్ధి లక్ష్యాలుగా ముఖ్యమంత్రి గొప్పగా ఆలోచించి అగ్రి ల్యాబ్‌లు నియోకజవర్గానికి ఒకటి ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు బాంధవుడుగా చరిత్రలో నిలిచి ఉంటారు.

– కోటే నాగమల్లేశ్వరి, గోపన్నపాలెం సర్పంచ్

వాసుబాబును కలిసిన అచ్యుతరామారావు



వాసుబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న అచ్యుతరామారావు

భీమడోలు: వైఎస్సార్ సీపీ జాయింట్ కార్యదర్శిగా నియమితులైన గుండుగొలనుకు చెందిన వగ్వాల అచ్యుతరామారావు శుక్రవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. భువనపల్లిలోని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుబాబుకు ఆయన పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వాసుబాబుకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వాసుబాబు గెలుపునకు కృషి చేస్తానని వివరించారు.

వర్జీనియాకు గిట్టుబాటు ధర

కొయ్యలగూడెం: వర్జీనియా పొగాకు మొదటి, రెండు (ఆకురేల్చు) కొట్టులకు సంబంధించి ఉత్పత్తి అయిన పొగాకుకి గిట్టుబాటు ధర లభిస్తోందని వర్జీనియా పొగాకు వేలం నిర్వహణ అధికారిణి గ్రేసీ మార్గరెట్ పేర్కొన్నారు. రైతు ప్రతినిధులతో శుక్రవారం వేలం కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం మొదటి రెండు కొట్లకు సంబంధించి 100 నుంచి 150 బేళ్ల వరకు రైతులు విక్రయానికి పెడుతున్నారని తెలిపారు. రైతు ప్రతినిధులు కొనుగోళ్ల ప్రక్రియలో మరిన్ని కంపెనీల ప్రాతినిధ్యం వహించేలా చూడాలని బోర్డు అధికారులను కోరారు. కాకర్ల నంది, ఎస్కే సైదులు, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, గెడా సత్తిబాబు, యాగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం



రావిపాటి సత్యశ్రీనివాస్



రామకుర్తి నాగేశ్వరరావు

భీమడోలు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం భీమడోలు మండల వైఎస్సార్ సీపీ పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నియామక వివరాలను ఓ ప్రకటనలో పేర్కొంది. సామాజిక వర్గాల వారీగా 15 మంది కమిటీ సభ్యులను నియమిస్తూ వారికి సముచిత స్థానం కల్పించారు. పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న పార్టీ కేడర్‌కు కీలక పదవులను అప్పగించింది. భీమడోలు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ (కురెళ్లగూడెం), మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు (భీమడోలు) మూడో సారి పదవులు వరించాయి. అధికార ప్రతినిధులుగా భలే విష్ణునారాయణ (ఆగడాలలంక), గుల్లిపల్లి సుదర్శన్‌రావు (పూళ్ల), కార్యదర్శులుగా పంతుల రమేష్ (సూరప్పగూడెం), మానుకొండ గాంధీ (కోడూరుపాడు), కోశాధికారిగా సవలం నాని (వడ్లపట్ల), జాయింట్ కార్యదర్శులుగా సున్నా నాగేశ్వరరావు (పెదలింగంపాడు), అల్లు శ్రీనివాసరావు (పూళ్ళ), భలే కిషోర్ (ఆగడాలలంక), కార్యనిర్వాహక సభ్యులుగా కాలి రవికుమార్ (పోలసానిపల్లి), ఆకుల ప్రసాద్ (భీమడోలు), పూలఖండం మధు (పూళ్ళ), పందుల మణెమ్మ (భోగాపురం), కూరపాటి వెంకట లక్ష్మీ (పూళ్ళ)లను నియమించారు. వైఎస్సార్ సీపీ విజయానికి పార్టీ శ్రేణులను కలుపుకుని మండల పార్టీ కార్యవర్గం నాయకులు తమ వంతు కృషి చేయాలి.

ఉంగుటూరు కార్యవర్గం ఇదే

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ ఉంగుటూరు మండల ప్రెసిడెంట్‌గా మరడ మంగరావు, జనరల్ సెక్రటరీగా బావన సూరిబాబు, అఫిషియల్ స్పోక్ పర్సన్‌గా ఉసురుమర్తి విజయబాస్కర్, బాదరాలు సుబ్రహమణ్యం, సెక్రటరీగా గంజి ప్రభాకరరావు, మర్లపాటి వెంకటరత్నం, ట్రెజరర్‌గా కొండపల్లి శ్రీను, జాయింట్ సెక్రటరీలుగా మనసాల కోటేశ్వరరావు, మలకల పల్లి నాగు, ఆకృతి కిషోర్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా కురసాలదుర్గ, రందే రామకృష్ణ, కొమ్మిన శాంతి, వంకిన భారతి, ఎస్.వెంకటలక్ష్మిలను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

ఎమ్మెల్యే కొఠారుకు బిషప్ జయరావు ఆశీస్సులు



బిషప్ జయరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కొఠారు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విశాఖ ఆర్‌సీఎం అగ్రిపీఠాధిపతిగా ఇటీవల అదనపు బాధ్యతలు చేపట్టిన బిషప్ పొలిమేర జయరావును ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి శుక్రవారం స్థానిక గ్రేవియర్ నగర్‌లోని బిషప్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు దెందులూరు నియోజకవర్గ ప్రజలకు అబ్బయ్య చౌదరి చేసిన సేవలు ఎనలేనివని, మరోసారి ఎమ్మెల్యేగా తిరుగులేని మెజారిటీతో విజేతగా గెలుపొందుతారని ఆశీర్వదించారు. అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఏలూరు ఆర్‌సీఎం పీఠాధిపతిగా పేద పిల్లలకు విద్య, వసతి సౌకర్యాలతోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్న బిషప్ జయరావు తనకు దైవ సమానులని కొనియాడారు. బిషప్ జయరావు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు.

హీరో మెగా సర్వీస్, ఎక్స్ఛేంజ్ కార్నివాల్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సాయి స్వర్ణ హీరో షోరూం ఆధ్వర్యంలో ఏలూరు ఒన్‌టౌన్‌లోని పేరయ్య కోనేరు రామకోటి గ్రౌండ్‌లో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మెగా సర్వీస్, ఎక్స్ఛేంజ్ కార్నివాల్ నిర్వహించనున్నట్టు ఆ షోరూం జనరల్ మేనేజర్ ఏవీ సోమేశ్వరరావు, హీరో కంపెనీ టెరిటరీ సర్వీస్ మేనేజర్ మనోజ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అతితక్కువ డౌన్ పేమెంట్‌గా రూ.99 చెల్లించి హీరో స్కూటర్ పొందవచ్చని, రూ.3,999 డౌన్ పేమెంట్ చెల్లించి మోటార్ సైకిల్ కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. ఎంపిక చేసిన వాహనాల కొనుగోలుపై రూ.10 వేలు వరకు క్యాష్ బ్యాక్ ఆఫర్ ఉందని తెలిపారు. కస్టమర్లకు కంటి, దంత, సాధారణ వైద్య పరీక్షల నిర్వహణ, ప్రతి గంటకు లక్కీ డ్రా తీసి ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. హీరో మోటార్ సైకిల్, స్కూటర్లు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పాలనను ఆదరించాలి



నిడమర్రులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



శ్రీరామవరంలో మాట్లాడుతున్న నాయకులు

నిడమర్రు: రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలనను తెచ్చుకోవాల్సి బాధ్యత మనదేనని, వచ్చే ఎన్నికలలో సంక్షేమ సారథి జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. శుక్రవారం నిడమర్రులో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు మద్దతుగా వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ఎన్నికల హామీలను వివరించారు. మీకు ప్రభుత్వం నుంచి లబ్ధి కలిగితే తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్నూరి ఉమ, వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ పోలిశెట్టి రమేష్, నాయకులు గుడిసే జాన్, దూసనపూడి సత్యనారాయణ, పోలిశెట్టి మురళీ, పతివాడ శ్రీను, అంబళ్లశ్రీను, పెద్దిరెడ్డి సత్యనారాయణ, గణపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామవరంలో..

దెందులూరు: గ్రామగ్రామాన మరింత అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని, ఇచ్చిన వాగ్దానాలన్నీ 99 శాతం అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అది సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం రాత్రి శ్రీరామవరం బీసీ ఏరియాలో మేమంతా సిద్ధం-మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని లబ్ధిదారులకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి రెండు బటన్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. తొలుత వీధివీధిన మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి బాణ సంచా కాల్చారు. కార్యక్రమంలో రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, నాయకులు పర్వతనేని నరేంద్ర, పోతునూరు బాల్లి, పుల్లా శివప్రసాద్, పేరం ప్రసాద్, ఎంపీటీసీ కాలి ఇమ్రాయేలు, అక్కినేని శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కనుమూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదపాడులో..

పెదపాడు: బడుగు, బలహీనవర్గాలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనపై ఉందని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన పెదపాడు ఇందిరా కాలనీ రామచంద్రపురం గ్రామంలో నేను సిద్ధం-మాఊరు సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పెదపాడు వైస్ ఎంపీపీ రెడ్డి నర్సింహమూర్తి, ఎంపీటీసీ సభ్యులు కడియం మరియమ్మ, ఉపసర్పంచ్ చేపేని కృష్ణ, సచివాలయ కన్వీనర్ రమణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బూత్ స్థాయి సమావేశం

ఏలూరు రూరల్: 15 డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము నివాసంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు పరిశీలకుడిగా హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు చేపట్టాల్సిన విధులపై చర్చించారు. పార్టీ జిల్లా యూత్ సెక్రటరీ దెక్కత జయరామిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అబ్బిరెడ్డి రంగముత్యాలు, సచివాలయ కన్వీనర్ ఎలగ అన్నవరం తదితరులు పాల్గొన్నారు.


ఇసుక తిన్నెలపై పారిశుధ్య పనులు

పోలవరం రూరల్: పట్టిసం మహాశివరాత్రి ఉత్సవాల సమయంలో ఇసుక తిన్నెలపై పారవేసిన చెత్తా చెదారాన్ని తొలగించే పనులు పట్టిసం గ్రామ పంచాయతీ చేపట్టింది. ఇసుక తిన్నెలపై చిరు వ్యాపారులు, భక్తులు పారవేసిన చెత్తను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు.


సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

ఏలూరు (టూటౌన్): ఆకుకూరలు తినండి.. ఆరోగ్యంగా ఉండండి, చిరుధాన్యాలు తినండి.. చిరకాలం జీవించండి అనే నినాదంతో పోషణ పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ నగర్ ఏరియాలో 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏలూరు అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ ఎ.పద్మావతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు, పాలు వంటి పోషక విలువలతో కూడిన ఆహార సమతుల్యాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టార్-1 సూపర్ వైజర్ బి.మంగ, ఏఎస్ఎం బేగం, మహిళా పోలీసు ఎం.సంధ్యారాణి, సౌఖ్య, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆయాలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన



ఉంగుటూరు: సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు



భీమడోలు: ఎంసీసీపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఉంగుటూరు: ఎన్నికలు సజావుగా జరగడానికి రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావలి కోరారు. శుక్రవారం రాత్రి ఆర్ఓ కార్యలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఖాజావలి మాట్లాడుతూ రేపటి నుంచి ఏ సభలు సమావేశాలు నిర్వహించినా తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలా తీసుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రచారానికి సంబధించిన ఖర్చు ఎన్నికల అభ్యర్థి లెక్కల్లోకి తీసుకుంటామని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రచారాలకు ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా అనుమతి పొందాలని తెలిపారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రచారాలు చేయవద్దు

భీమడోలు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల అభ్యర్థులు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ప్రచారాలు చేయొద్దని, చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని భీమడోలు సీఐ బీబీ రవికుమార్ అన్నారు. భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో భాగంగా ఎంసీసీలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాటించాల్సిన నియమ నిబంధనలపై వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై వై.సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అధికారులకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. కోడ్ పటిష్ఠంగా అమలు చేస్తున్నామని, విస్మరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం మద్దతుగా ప్రచారం చేయడం, సభలు, సమావేశాల నిర్వహణకు ఆర్వోల నుంచి ముందస్తుగా అనుమతులు పొందాలన్నారు. కుల, మతాలను కించపర్చకుండా స్నేహపూర్వక వాతావరణంలో ప్రచారాన్ని చేసుకోవాలన్నారు. సి విజిల్ యాప్‌లో గానీ, ఎన్నికల కమిషన్ సూచించిన యాప్‌ల్లో గానీ ఆర్వోకు దరఖాస్తు చేసుకుని పర్మిషన్లు పొందాలన్నారు. డోర్ అటు డోర్ ప్రచారం చేసినా, బైక్‌లు, వెహికల్స్‌పై ప్రచారం చేసినా విధిగా అనుమతులు తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో తుమ్మగుంట రంగ, ప్రత్తి మదన్, శేషపు గిరి, ఆదిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
దెందులూరు, ఉంగుటూరు
9912220559
90102 23729
63097 62918
Office mail : tpgadvt@gmail.com